www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 16 అక్టోబర్ 2023



దసరాకు ఊరెళ్లితే ...జర జాగ్రత్త

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

దసరా పండుగ సందర్భంగా ఎవ్వరైనా ఊరెళ్లితే పోలీసులకు సమాచారం ఇచ్చి వెళ్లాలని ఎస్ఐ కె.రామారావు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా వచ్చిన సెలవులకు పిల్లలతో కలిసి సరదాగా ఏదైనా ఊరెళ్లె పరిస్థితి నేపథ్యంలో ప్రజలకు ఎస్ఐ కొన్ని సూచనలు చేశారు. ప్రజలు ఏదైన పని మీద ఇతర ప్రాంతాలకు వెళ్లే క్రమంలో విలువైన బంగారు నగలు, డబ్బు సాధ్యమైనంత మేర లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు. ఒకటి రెండు రోజులే కదా అని నిర్లక్ష్యం చేయరాదని చెప్పారు. ఇళ్లకు తాళం వేసి, ఇలా టూర్లకు వెళ్లాలనుకుంటే పోలీసులకు సమాచారం తెలియజేయాలని ఆయన సూచించారు. అలా వెళితే దొంగతనాలు జరగకుండా నివారించేందుకు ఆయా ప్రాంతాల్లో పోలీసు గస్తీతోపాటు, ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

దళితుల సమస్యలపై పోరాటాలే శరణ్యం

దళితుల సమస్యలపై పోరాటాలే శరణ్యం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



సదస్సులో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

మోడీ పాలనలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, దీన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. దళిత సమస్యల పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ మార్గాలను చూపుతూ ఆదివారం కాకినాడ సూర్య కళామందిరంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆండ్ర మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర దళిత సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితుల సమస్యను ప్రతి ఒక్కరూ సామాజిక సమస్యగా చూడాలన్నారు. పదేళ్లలో మానవాభివృద్ధిలో, పిల్లల సంరక్షణలో, చదువుల్లో, ప్రజలకు మెరుగైన వైద్యం, ఆరోగ్యం అందించడంలో దేశంలోనే మొదటి స్థానంలో కేరళ వామపక్ష ప్రభుత్వం నిలిచిందన్నారు. అలాంటి అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. నిధులను దారి మళ్లించి సబ్‌ప్లాన్ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. గడచిన 10 ఏళ్లలో మోడీ ప్రభుత్వం స్వచ్ఛభారత్ నినాదం ఇవ్వడం తప్ప ప్రజలకు ఉపయోగపడే ఒక్కపనీ చేయలేదన్నారు. కుల వివక్షను అంతం చేసినప్పుడే నిజమైన స్వచ్ఛభారత్ అని అన్నారు. నా ఎస్‌సిలు, నా బిసిలు అంటూ పదేపదే చెబుతున్న జగన్ కేంద్రంతో సంబంధం లేకుండా కుల గణన తక్షణం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయకుండా ద్రోహం చేసిన బిజెపిని వైసిపి, టిడిపి, జనసేనలు ఎందుకు బలపరుస్తున్నాయో చెప్పాలన్నారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ దళితుల స్థితిగతులను తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు సిపిఎం ప్రత్యామ్నాయ మార్గాలను సూచించిందన్నారు. ఓ పక్క కమ్యూనిస్టు ఉద్యమం, మరోవైపు అంబేద్కర్ ఉద్యమం రెండూ కలిసి దళితుల హక్కుల కోసం పోరాటాలు జరుగుతున్నాయన్నారు. దళితుల హక్కులను కాపాడకపోతే రాబోయే ఎన్నికల్లో వైసిపి, బిజెపిలను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపి, వైసిపి పాలనలో దళితులపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. అంబేద్కర్ పేరుతో ఉన్న పథకానికి ఎందుకు పేరు మార్చారన్నారు. దళితులు ఎదుర్కొంటున్న శ్మశానాల సమస్యను పరిష్కరించాలన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ దళితులు ఓటు బ్యాంకుగానే నాయకులు చూడటం శోచనీయమన్నారు. అట్రాసిటీ కేసుల్లో దళితులకు సరైన న్యాయం జరగడం లేదన్నారు. సిపిఎం రాష్ట్ర నల్లప్ప మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలన్నారు. సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు జి.బేబిరాణి మాట్లాడుతూ మోడీ, జగన్ వల్ల దళితులకు ఒరిగిందేమీ లేదన్నారు. సమస్యలపై పోరాటాలే శరణ్యం అన్నారు. దళిత నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు దళితుల హక్కులు, చట్టాలను నీరుగారుస్తున్నాయన్నారు. ఐక్యంగా పోరాడి వీటిని సాధించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కెఎస్.శ్రీనివాస్, దువ్వా శేషబాబ్జి, కరణం ప్రసాదరావు, డాక్టర బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సిపిఎం కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, నాయకులు కె.సింహాచలం, సిహెచ్.రమణి, సిహెచ్.రాజ్‌కుమార్, చంద్రావతి, పద్మ పాల్గొన్నారు.

సిపిఎం సూచించిన ప్రత్యామ్నాయాలు

దళిత సమస్యల పరిష్కారానికి సిపిఎం కొన్ని ప్రత్యామ్నాయాలను సూచించింది. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు వీటిని సదస్సులో ప్రవేశపెట్టారు.

- సబ్‌ప్లాన్ చట్టాన్ని బలోపేతం చేసి అమలు చేయాలి. బడ్జెట్లో 17.01 శాతం నిధులను కేటాయించాలి. ఖర్చు చేయని నిధులు తర్వాత సంవత్సరానికి తిరిగి కేటాయించి ఖర్చు చేయాలి.
- ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా సవరించాలి. కౌంటర్ కేసులు పెట్టినా, రాజీలు చేసినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి.
- జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు, ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలి.
- కులవివక్షత, అంటరానితనంపై ప్రభుత్వమే ప్రచార క్యాంపెయిన్ నిర్వహించాలి. టోల్ ఫ్రీ నెంబర్ పెట్టాలి. నిలుపుదల చేసిన సంక్షేమ పథకాలను అమలు చేయాలి.
- శ్మశానాల అభివృద్ధికి ఇచ్చిన జిఒను అమలు చేయాలి. దళితులను హత్య చేసిన వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధితులకు నష్ట పరిహారం ఇచ్చే చట్టాన్ని రూపొందించాలి. మూతబడ్డ ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలను తెరిపించాలి.
- డప్పు కళాకారులు, చర్మకారులకు వయస్సుతో నిమిత్తం లేకుండా రూ.వేల పెన్షన్ ఇవ్వాలి. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి 3 సెంట్ల ఇంటి స్థలం, 2 ఎకరాల సాగుభూమి కేటాయించాలి. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఇవ్వాలి.
- కోనేరు రంగారావు సిఫార్సులను అమలు చేయాలి. భూస్వాముల ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి.
- అసైన్డ్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలి. అసైన్డ్ దారుల కుటుంబాల మహిళల పేరుతో పట్టాలివ్వాలి అసైన్డ్ భూమి కలిగి ఉన్న రెండున్నర ఎకరాలలోపు రైతుల్ని వినహాయించాలి.
- శ్మశానాల్లో పని చేస్తున్న కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి. అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించాలి. విదేశీ విద్యోన్నతికి నిధులు పెంచాలి.
- దళిత, గిరిజనులకు ఇస్తున్న ఉచిత విద్యుత్‌ను 300 యూనిట్లకు పెంచాలి. కాటికాపరులు, స్కావెంజర్స్ సమస్యలు పరిష్కరించాలి. దళిత క్రైస్తవులను ఎస్‌సి జాబితాలో కలపాలి.
- ప్రభుత్వ రంగాన్ని కాపాడాలి. బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి. ప్రమోషన్లలో రోస్టర్ పద్ధతిని పాటించాలి. భారత రాజ్యాంగాన్ని, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల్ని కాపాడుకోవాలి.
- ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్లో చేర్చాలి.
- కుల గణన జరపాలి. కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. కేంద్రంతో నిమిత్తం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కులగణనకు చర్యలు తీసుకోవాలి.
- 104, 107 జిఒలను రద్దు చేయాలి.



మాట్లాడుతున్న అరుణ్

విద్యుత్ భారాలపై తీవ్ర వ్యతిరేకత

-వామపక్షాల ప్రజా బ్యాలెట్‌కు అనూహ్య స్పందన


బ్యాలెట్ పేపర్లను లెక్కిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఎన్నికల ముందు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ తన నాలుగున్నరేళ్ల పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాలు వేశాన్నారు. జగన్ సర్కార్ పెంచిన విద్యుత్ ఛార్జీలపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు వామపక్షాల ఆధ్వర్యంలో ఆదివారం ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. విద్యుత్ భారాలపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత స్పష్టమైంది. ఆజాద్ చౌక్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకూ ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా బ్యాలెట్‌లో విద్యుత్ ఛార్జీలను పెంపుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వంకు అనుకూలమా? వ్యతిరేకమా? అని ప్రశ్నలతో ప్రజల అభిప్రాయాలను బ్యాలెట్ పేపర్ ద్వారా సమాధానాలను రాబట్టారు. గంట వ్యవధిలో 486 మంది పాల్గొన్నారు. ఇందులో 477 మంది విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా, ఇద్దరు అనుకూలంగా తమ మద్దతును ఇచ్చారు. మరో ఏడు బ్యాలెట్ పత్రాలు చెల్లకుండా పోయాయి. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిపిఐ నగర కార్యదర్శి వి.కొండలరావు, సిపిఐ(ఎంఎల్ న్యూడెమోక్రసీ) నగర కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ మాట్లాడారు. మోడీ ప్రభుత్వం విద్యుత్ రంగం మొత్తం ప్రయివేటీకరించేందుకు తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రాష్ట్రంలో సిఎం జగన్ అత్యధిక వేగంగా అమలు చేస్తున్నారన్నారు. ప్రజలపై అదనపు భారాలను మోపుతున్నారన్నారు. ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీల పేరుతో అదనపు భారాన్ని మోపడం దుర్మార్గమన్నారు. ఇవి చాలవన్నట్టు ప్రజలపై స్మార్ట్ మీటర్ల పేరుతో మరొక భారాన్ని మోపేందుకు సిద్ధమవుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్ల తయారీకి ఆదాని కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. విదేశాల నుంచి దిగుమతి చేస్తున్న బొగ్గు రెట్టింపు ధరకి ఆదానీ నుంచి కొంటున్నారని, బొగ్గు దిగుమతి చేసే ఓడ రేవులను కూడా ఆదానికి కట్టబెట్టారన్నారు. విద్యుత్ రంగం మొత్తాన్ని ఆదానీకి అప్పగించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయని తెలిపారు. అంతిమంగా ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం ఏప్రిల్ నెల నుంచి రెట్టింపు అయ్యాయన్నారు. ఈ భారం భవిష్యత్‌లో కొనసాగే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, నాయకులు ఎస్ఎస్.మూర్తి, రామకృష్ణ, ఉమా, మురళి, స్రవంతి, రాము, సోమేశ్వరావు, కాంతారావు, సిపిఐ నాయకులు కె.రాంబాబు, సప్పా. రమణ, నల్ల.రామారావు, న్యూడెమోక్రసీ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కె.భాను ప్రసాద్, నాయకులు సతీష్, శ్రీను, గుత్తుల సత్యవతి, దినేష్, రవణ పాల్గొన్నారు.

వంగలపూడిలో బాబుతో నేను


బాబుతో నేను కార్యక్రమంలో బొడ్డు

ప్రజాశక్తి - సీతానగరం

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలోని వంగలపూడి గ్రామంలో బాబుతో నేను కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇంటింటా కరపత్రాలను పంచుతూ చంద్ర బాబు అక్రమంగా అరెస్టు చేశారంటూ ప్రజలకు వివరించారు. 9261292612 నెంబర్‌కు మిస్సెడ్ కాల్ చేసి చంద్రబాబుకి మద్దతు తెలపాల్సిందిగా ప్రజలను కోరారు. అదేవిధంగా అక్కడ ప్రజలతో ప్రజావేదిక ఏర్పాటు చేసి చంద్రబాబు అరెస్టును వివరిస్తూ, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా బయటకు రావాలని కాంక్షిస్తూ బొడ్డు వెంకట రమణ చౌదరి వంగలపూడి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాటవరం చర్చిలో సంఘ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాటవరం శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిపి నాయకులు గద్దె సురేష్, షేక్ మీరా షరీఫ్ రాజు, సంగన చినపోసియ్య, పుక్కాల శ్రీను, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలామ్‌కు ఘన నివాళి


కడియం మండలం వేమగిరిలో కాటన్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అభిమానులు

ప్రజాశక్తి - యంత్రాంగం

మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత ఎపిజె అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **కడియం** అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఆదివారం వేమగిరి బుద్ధ విహార్లో మైత్రేయి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. చెల్లపిళ్ల వెంకట శాస్త్రి, కళాశాల సమితి అధ్యక్షులు అడపా సుబ్రహ్మణ్యం, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు చిలుకూరి శ్రీనివాసరావు కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకుడు మద్రి సుబ్రహ్మణ్యం, రచయిత గౌరవ్, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పిఎస్ఎన్ రాజు, రాజేంద్ర, మూర్తి, పత్తిపాటి నల్లరాజు తదితరులు పాల్గొన్నారు. **రాజానగరం** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి విసి పద్మరాజు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ డిఎల్ఆర్‌లో ఎంటెక్ ప్రాజెక్టు వర్క్ చేస్తున్న సమయంలో అబ్దుల్ కలాంను తరచూ చూసేవారమని అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజహితంగా ముందుకు సాగా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధి కారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. **చాగల్లు** స్థానిక చంద్రవరం శాఖా గ్రంథాలయంలో అబ్దుల్ కలాం జయంతిని నిర్వహించారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి గ్రంథ పాలకులు గద్దె శ్రీనివాస్, సుమన్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. **పెరవలి** మండలంలోని ముక్కామలలోని ఇనుపకోళ్ల రాఘవరావు మెమోరియల్ గ్రామీణ శాఖా గ్రంథాలయంలో అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయం అభివృద్ధి కమిటి అధ్యక్షులు కడియాల సాయిరామారావు, రిటైర్డ్ ఎంఇఒ .నల్లా సత్యనారాయణ, గ్రంథాలయాధికారి ఎం.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. **సీతానగరం** అబ్దుల్ కలాం జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక పోటీల్లో సీతానగరం సూర్యచంద్ర స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గీతిక, మహితా చౌదరి, శ్రావ్య, లక్ష్మీ దుర్గ బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను పాఠశాల ఛైర్మన్ కనికిరెడ్డి, కరస్పాండెంట్ లక్ష్మీప్రసన్న, హెచ్ఎం ఫణీంద్ర రావు, ఉపాధ్యాయులు సుమంత్, రామకష్ణ అభినందించారు.

రైళ్లను యథాతథంగా పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

గతంలో మాదిరిగానే కొవ్వూరు రైల్వేస్టేషన్లో నిలిచే రైళ్లను యథాతథంగా పునరుద్దించాలని కొవ్వూరు రైల్వే పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. ఆదివారం సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కరోనా పేరుతో గతంలో రద్దు చేసిన పలు రైళ్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కొవ్వూరు పట్నంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల మద్దతు కూడగట్టాలని సమావేశం తీర్మానించింది. అదేవిధంగా సమితిలో అన్ని వర్గాల నుంచి ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించారు. దీనికోసం ఒక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజకీయ వర్గాల నుంచి ఉద్యోగ వర్గాల నుంచి ఇద్దరు ప్రజల నుంచి ఒకరిని నియమించారు. కమిటీలో ప్రముఖ న్యాయవాది పిల్లలమర్రి మురళీకృష్ణ ఎర్రంసెట్టి తిలక్, నాగేశ్వరరావులు ఎంపికయ్యారు.


రాజమహేంద్రవరంలో నిరసన తెలుపుతున్న ఆదిరెడ్డి అప్పారావు తదితరులు

చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన

ప్రజాశక్తి - గోపాలపురం, రాజహేంద్రవరం

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా న్యాయానికి సంకెళ్లు పేరుతో టిడిపి శ్రేణులు చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన తెలిపారు. రాజమహేంద్రవరంలోని ఆజాద్ చౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, నాయకులు వర్రే శ్రీనివాస్, రెడ్డి మణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. గోపాలపురం మండలంలోని చర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కూనపోం ప్రసాద్ బాబు, మండల ఎస్‌సి సెల్ నాయకులు కొడవటి రంగరాజు, నూతంగి శ్రీను, రామారావు,బుజ్జిబాబు, నాగేంద్ర, గంగాధర్ పాల్గొన్నారు.

మంగళ సూత్రాల బహూకరణ

కడియం : మండలంలోని మురమండ బస్టాండ్ సెంటర్‌లోని కనకదుర్గమ్మ అమ్మవారికి మాజీ ఎంపిపి మార్గాని లక్ష్మీ, సత్యనారాయణ దంపతులు సుమారు రూ.30 వేల విలువైన బంగారు మంగళ సూత్రాలు ఆదివారం బహూకరించారు.. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయ కమిటి అధ్యక్షులు యర్రంశెట్టి వీరబాబు వారికి కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విజయదశమి సందర్భంగా ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - చాగల్లు, పెరవలి

విజయదశమి సందర్భంగా చాగల్లు ఒళ్ళు గుంట (శెట్టి బలిజ సంఘం) కనకదుర్గ దేవాలయం ప్రాంగణంలో మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమాలను మంత్రి డాక్టర్ తానేటి వనిత ప్రారంభించారు. రాష్ట్ర బిసి జెఎసి కన్వీనర్ మార్గాని నాగేశ్వరావు దంపతులు ప్రత్యేక పూజలు జరిపి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. కట్టా దుర్గా ప్రసాద్ దంపతులు 108 చీరలను ఉత్సవ కమిటీకి అందజేశారు. దాతలు ఇచ్చిన పసుపు, కుంకుమ, చీరలు, 0కలశాలు మంత్రి వనిత చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, శెట్టిబలిజ యువత సంఘ పెద్దలు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పెరవలి మండలంలోని పలు గ్రామాల్లో శరన్న నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఉదయం నుంచి ప్రారంభం అయ్యాయి. ఖండవల్లి, పెరవలి, కాకరపర్రు, కానూరు, అన్నవరప్పాడు, పిట్టల వేమవరం తదితర గ్రామాల్లో అమ్మవారి దేవాలయాల వద్ద అమ్మవారిని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉండ్రాజవరం : మండలంలోని తాడిపర్రు రోడ్డులో సబ్ స్టేషన్ వద్ద కొత్త 33 కె.వి విద్యుత్తు లైన్‌లు నెలకొల్పేందుకు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఆరు గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎపిఇపిడిసిఎల్ నిడదవోలు ఇఇ బి.వీరభద్రరావు తెలిపారు. కావున తాడిపర్రు, పాలంగి, కె.సావరం, చివటం గ్రామాల గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఘనంగా చేతుల పరిశుభ్రత దినోత్సవం




ఉండ్రాజవరంలో అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ వేడుకలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. **గోకవరం** మండలంలోని రంప ఎర్రంపాలెం గ్రామంలో సర్పంచ్ బాదంపూడి హర్షిత ఆధ్వర్యంలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఉపసర్పంచ్ దాకారపు ధర్మరాజు, బాదంపూడి ప్రకాష్, వార్డ్ మెంబర్ తలారి కాటమస్వామి, అంగన్‌వాడీలు, యాని మేటర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **కడియం** మండలంలోని దుళ్ల గ్రామంలో సర్పంచ్ కొండపల్లి పట్టియ్య అధ్యక్షతన ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్, కార్యదర్శి విజయరాజు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** గ్లోబల్ హ్యాండ్ వాష్ డేను మండలంలోని పలు గ్రామ సచివాలయాలు, విద్యాసంస్థలు, పలు ప్రయివేట్ ప్రాంతాల్లో జరి గాయి. ఆయా కార్యక్రమాల్లో మండల అధికా రులు, ఉపాధ్యాయులు, విద్యా ర్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఉండ్రాజవరం జడ్‌పి ఉన్నత పాఠ శాలలో హెచ్ఎం ఎం.విశ్వ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెండే వెంకటరావు, ఐ.రాంబాబు పాల్గొన్నారు.


గోకవరంలో చేతులు శుభ్రం చేస్తూ అవగాహన కల్పిస్తున్న వైసిపి నాయకులు

కార్టూన్ 'నిజం'



రోడ్డు మరమ్మతు పనులు వేగవంతం


రోడ్డు కం రైలు బ్రిడ్జిపై పనులను పరిశీలిస్తున్న మంత్రి వనిత

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

రోడ్డు కం రైలు బ్రిడ్జి రోడ్డు మరమ్మత్తు పనులు శరవేగంగా సాగుతున్నాయని హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత అన్నారు. ఆదివారం రోడ్డు కం రైల్వే బ్రిడ్జిపై జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. వాస్తవ పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముందుగా నిర్దేశించిన లక్ష్యం ప్రకారం అక్టోబర్ 26 నాటికి రోడ్డు కం రైల్వే బ్రిడ్జిపై రోడ్డు నిర్మాణ పనులు పూర్తి అవుతాయని ప్రకటించారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు అభివృద్ధి పనుల కోసం రూ.2.10 కోట్ల అంచనా వ్యయంతో చేస్తున్నామన్నారు. ఈ మార్గం ద్వారా అత్యవసర అవసరాల కోసం వెళ్లే ద్విచక్రవాహనదారులను కూడా పూర్తిగా నిషేధించాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైల్వే బ్రిడ్జి పనుల కోసం మరో రూ.32 కోట్ల ఖర్చు అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బిఎస్‌పి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని కాకరపర్రు గ్రామంలో ఆదివారం బిఎస్‌పి నిడదవోలు నియోజకవర్గ కన్వీనర్ వెన్నపు సుధాకర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గంలో దళిత ఉద్యోగులకు రక్షణ లేకుండా పోయిందని, దళితులు దాడులకు వేధింపులకు తరచూ గురి అవుతున్నారని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 ఏళ్ల గడిచినా దళితులకు నేటికీ స్మశానానికి అవసరమైన స్థలం లేకుండా పోయిందన్నారు. దళితవాడల అభివృద్ధి కోసం ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులను సైతం వైసిపి ప్రభుత్వం పక్కదారి పట్టించిందని దుయ్యబట్టారు. ఈనెల 18న ఉండ్రాజవరంలో జరుగునున్న బహిరంగ సభకు బహుజనలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి గుమ్మాపు చిత్రశేచేన్, నల్లి రమేష్ పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన


వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఏ గోరంట్ల

ప్రజాశక్తి - కడియం

కడియం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో ఆదివారం ఎన్‌టి ఆర్ ట్రస్ట్, గోరంట్ల శాంతారావు ఫౌండేషన్(జిఎస్ఆర్) సంయుక్త సహకారంతో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఎంఎల్ఎ గోరంట్లతోపాటు, రూరల్ నియోజకవర్గం టిడిపి పరిశీలకులు అంగర రామ్మోహన్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ పేదల కోసం ఉచితంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేసి వ్యాధి నిర్ధారణ కొరకు అన్ని రక్త పరీక్షలు, ఎక్స్ రే వంటి అనేక వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెలుగుబంటి రఘురామ్, మార్గాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

కత్తెరతో భార్యపై దాడి

-అదే కత్తెరతో పొడుచుకున్న భర్త

ప్రజాశక్తి – గోపాలపురం

కుటుంబ కలహాల నేపథ్యంలో కత్తెరతో భార్యను పొడిచిన భర్త అదే కత్తెరతో తాను పొడుచుకుని ఆసుపత్రి పాలైన సంఘటన మండలంలోని చిట్యాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల కథనం ప్రకారం...మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన మొయ్యేటి చంద్రమోహన్‌కు చెల్లోలుకు చెందిన మేరీకి ఏడేళ్ల కిందట వివాహం జరిగింది. వివాహ అనంతరం వారి దాంపత్య జీవితంలో పాప, బాబు జన్మించారు. కూలి పనులు చేసుకుని జీవిస్తున్న ఆ భార్య భర్తల మధ్య కలహాలు ప్రారంభం అయ్యాయి. ఈ క్రమంలో తన భార్యను ఆదివారం కత్తెరతో పలుచోట్ల పొడిచి అనంతరం అదే కత్తెరతో తాను పొట్టలో బలంగా పొడుచుకున్నాడు. చుట్టుపక్కల వారు గమనించి 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సిఐ అనసూరి శ్రీనివాసరావు, ఎస్‌ఐ కె.సతీష్ కుమార్ ఆసుపత్రికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. తల్లీదండ్రులిద్దరూ ఆసుపత్రి పాలు కావడంతో అభం శుభం తెలియని పిల్లలు ఇద్దరూ అనాథల్లా ఇంటిదగ్గర ఎదురుచూపులు చూస్తున్నారు.

కాపవరంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని కాపురంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో టేకుమూడి కామరాజుకు చెందిన తాటాకిల్లు దగ్ధమైంది. కామరాజు భార్య నాగమని టీ పెట్టేందుకు పొయ్యి వద్దకు వెళ్లింది. అప్పటికే మంటలు ఇంటికి వ్యాపించాయి. ఇంట్లో సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో నాగమణికి గాయాలయ్యాయి. సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. విఆర్‌ఓ శ్రావణి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధితులకు నష్టపరిహారాన్ని అందే విధంగా కషి చేస్తామని తెలిపారు.

బైక్ చోరీపై ఫిర్యాదు

ప్రజాశక్తి-రామచంద్ర పురం

రామచంద్రాపురం మండలం తోటపేటలో మేడిశెట్టి శ్రీనివాస్ హీరో హోండా బైక్ చోరీకి గురైంది. ఈ మేరకు శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాళం వేసి ఇంటి ముందు పెట్టుకున్న బైక్ గుర్తు తెలియని వ్యక్తులు ఈడ్చుకుంటూ వెళ్లి ఆటోలో వేసుకుని వెళ్లిపోయారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పేకాట శిబిరంపై దాడులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి శివారు ఏటిగట్టు వద్ద ఆదివారం పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఎస్‌ఐ బివై.కిరణ్‌కుమార్ తన సిబ్బందితో దాడుల నిర్వహించారు. పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులో తీసుకుని వారి నుంచి రూ.1,010 స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

యానాం వార్తలు

దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి – యానాం

యానాం పరిధిలోని దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఉన్న దుర్గాదేవి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక కనకాలపేట, గోపాల్ నగర్, రామరాజు గార్డెన్, గణపతి నగర్, సీతమ్మ పేట, వెంకట్‌నగర్, కురసం పేట తదితర గ్రామాల్లో దుర్గమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేషనల్ గేమ్స్ టెక్నికల్ రిఫరీగా చింతా వెంకన్న

ప్రజాశక్తి – యానాం



ఈ నెల29 నుంచి నవంబరు 3వరకు జరిగే 37వ జాతీయ స్థాయి (పురుషులు, స్త్రీలు) అథ్లెటిక్స్ పోటీలకు టెక్నికల్ అఫీషియల్ రిఫరీగా యానాం శారాద విద్యానికేతన్ వ్యాయామ ఉపాధ్యాయుడు చింతా వెంకన్న ఎంపికైనట్లు హెచ్‌ఎం చిక్కాల వెంకటేశ్వరరావు తెలిపారు. పుదుచ్చేరి రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ రిఫరీగా ఎంపిక కావడం యానానికే గర్వకారణమని పలువురు అన్నారు. ఈ సందర్భంగా పలువురు చింతా వెంకన్నను అభినందించారు.

ఆభరణాలు ఇచ్చేందుకు సిద్ధం

ప్రజాశక్తి – యానాం



యానాంలో వెంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన ఆభరణాలను స్వాధీనం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని దేవస్థానం కమిటీ మాజీ చైర్మెన్ కాపగంటి ఉమాశంకర్, కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం శివాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవస్థానం పాలకవర్గానికి సంబంధించి తమ కాలపరిమితి తీరిపోయిందని, ఈ నేపథ్యంలో బంగారు ఆభరణాలైన స్వర్ణకిరీటం, సువర్ణ పుష్పం, మంగళసూత్రాలు, 108 కాసుల ఆభరణం తదితరమైన వస్తువులు, వందల ఏళ్ల క్రితం నాటి చిన్నపాటి బంగారు వస్తువులు వివిధ చోట్ల భద్రపరిచినట్లు తెలిపారు. తమ పాలకవర్గం కాలపరిమితి తీరిపోవడంతో ఆభరణాలు, ఫిక్సిడ్ డిపోజిట్లు, అకౌంట్లు, రికార్డులను తదితరమైనవాటిని డిప్యూటీ తహిశీల్దార్‌కు అప్పగించాలని పుదుచ్చేరి దేవాదాయశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసిందన్నారు. వాటిని తీసుకోవాలని ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు లేఖలు రాస్తున్నామని, కాని తీసుకోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా దేవస్థానంకు అధికారిగా ఖండవల్లి రామకృష్ణను నియమించారని ఆయనను సైతం ఆభరణాలు స్వాధీనం చేసుకోవాలని కోరినప్పటికి ఇప్పటివరకు స్పందనలేదన్నారు. కొంతమంది ఆభరణాల విషయంలో తమపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని వీటిని ఖండించేందుకు ప్రజలకు తెలిసేందుకు అందరికి చెబుతున్నట్లు తెలిపారు.ఆభరణాలు ఎక్కడ ఉన్నాయనేది బహిరంగంగా తెలియజేయకూడదని అందుచే భద్రరీత్యా రహస్యంగా ఉంచినట్లు తెలిపారు. ఆభరణాలను ఏ క్షణంలోనైనా తాము ఇవ్వడానికి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో పెట్టేందుకు చర్యలు: ఆర్‌ఎఒ

స్వామివారి ఆభరణాలు పెట్టేందుకు ప్రస్తుతం యానాంలో ఉన్న బ్యాంకు లాకర్లు, ట్రెజరీ సైతం అనువుగా లేవని ఆర్‌ఎఒ మునిస్వామి వివరణ ఇచ్చారు. త్వరలో సిద్ధమవుతున్న బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలో ఆభరణాలను భద్రపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకే వాటిని ప్రస్తుతం తీసుకోవడం లేదన్నారు.

ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి

ప్రజాశక్తితో వ్యవసాయశాఖ జెడి బోసుబాబు





ప్రజాశక్తి – అమలాపురం

పంటల బీమా, మద్దతు ధరకు పంట ఉత్పత్తుల కొనుగోలు, పెట్టుబడి రాయితీ తదితర పథకాలు అందాలంటే తప్పనిసరిగా ప్రతి రైతు ఇకెవైసి చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ జెడి బోసుబాబు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటికే ఈ-పంట నమోదు నూరు శాతం పూర్తి చేశామన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది ఇకెవైసి చేయించే పనిలో నిమగ్నమయ్యారన్నారు. ఇప్పటి వరకు సుమారు 95 శాతంపైగా పూర్తయినట్లు తెలిపారు. ఈనెల 16తో గడువు ముగుస్తున్నందున రైతులంతా ఆర్‌బికెల వద్దకు వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ముందస్తుగా నాట్లు మొదలు పెట్టడం, వెదజల్లే పద్ధతి ద్వారా జిల్లాలో వరి సాగు ఆశాజనకంగా ఉందని తెలిపారు. సంపూర్ణ స్థాయిలో ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజాశక్తి ముఖాముఖిలో ఆయన పలు అంశాలను వివరించారు.

ఖరీఫ్ లక్ష్యాన్ని చేరుకున్నారా.?

సాగు ప్రక్రియను వేగవంతం చేయడంతో ముందస్తుగా నాట్లు వేసేలా రైతుల్లో చైతన్యం తీసుకురాగలిగాం. అయితే వాతావరణం అనుకూల పరిస్థితులు నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో నాట్లు ఆలస్యమయ్యాయి. జిల్లాలో 22 మండలాల్లో ఈ ఏడాది 2.74 లక్షల ఎకరాల్లో 1.66 లక్షల మంది రైతులు వివిధ పంటలను సాగు చేస్తున్నారు. 1.57 లక్షల ఎకరాల్లో వరి, మిగిలిన 1.17 లక్షల ఎకరాల్లో కొబ్బరి, అరటి, పామాయిల్, వక్క, జీడి, తమలపాకు, జామ, సపోటా, పసుపు, మామిడి, పువ్వులు ఇతర పంటలు సాగు చేస్తున్నారు.

ఎరువుల లభ్యత ఎలా ఉంది.?

పంటల సాగులో కీలక పాత్ర పోషించే ఎరువుల కొరత లేకుండా ఇప్పటి వరకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ప్రస్తుతం పంట పాలు పోసుకునే దశలో ఉంది. మరో నెల రోజుల్లో కోతలకు వచ్చే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో వచ్చే నెల మొదటి వారంలో పంట అందుబాటులోకి వస్తుంది. దీంతో ప్రస్తుతం ఎరువుల అవసరం పెద్దగా ఉండదు.

సాగు సత్ఫలితాలను ఇవ్వడానికి ఎటువంటి చర్యలు చేపట్టారు.?

ఈ ఏడాది జూన్ నెల నుంచే ఖరీఫ్ సాగుకు నీరిచ్చేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు.సాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు. వెదజల్లే విధానం అనుసరించాలని అవగాహన కల్పించాం.దింతో పెట్టుబడి, సమయం కలిసి వస్తుందని అవగాహన కల్పించాం. దాదాపు ముప్పై శాతం ఈ పద్ధతిలో సాగు జరిగిందని అంచనా వేశాం.

రైతు గ్రూపులకు యంత్రాలు ఇచ్చారా.?

జిల్లాలో 455 రైతు భరోసా కేంద్రాలు పనిచేస్తున్నాయి. ప్రతి ఆర్‌బీకే పరిధిలో ఒక సీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. జిల్లాలో ఇప్పటికే 430 సిహెచ్‌సిలు ఏర్పాటు చేశాం. జిల్లాలో సహకార బ్యాంకు ద్వారా 1443 రైతు బందాలకు యంత్రాలకు కొనుగోలుకు రుణాలు మంజూరు అయ్యాయి. 40 శాతం రాయితీ,10 శాతం రైతు వాటాగా నిర్మాయించారు.అందులో 50 శాతం బ్యాంక్ ఋణంగా మంజూరు చేశారు.

అంగన్‌వాడీల ప్రాజెక్టు కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రత్తిపాడు సెక్టార్ నూతన కార్యవర్గం ఎన్నిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీ రాణి ఆధ్వర్యంలో శనివారం ప్రత్తిపాడు అంబేద్కర్ పార్క్ ఆవరణలో నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రత్తిపాడు సెక్టార్ అధ్యక్షురాలిగా కె.సునీత, ప్రధాన కార్యదర్శిగా అల్లాడి లక్ష్మి, కోశాధికారిగా కె.హేమలత, ఉపాధ్యక్షునిగా ఎస్.అమలావతి, పి.నూకరత్నం, పి.గంగాభవాని, కె.అచ్చిరాజు, మరియ, సహాయ కార్యదర్శి టి.నాగసత్యవతి, టి.రాణి, యు.ఉమాశంకరి, కార్యవర్గ సభ్యులుగా ఎం.నాగలక్ష్మి, ఆర్.రత్నకుమారి, ఎం.రాధిక, సిహెచ్.వెంకటలక్ష్మి, పి.సూర్యకుమారి, కె.రమ్య, ఎం.నాగలక్ష్మి, యు.జ్యోతి, సుబ్బలక్ష్మి, రత్నం, కుమారి, సౌజన్య, నాగులమ్మ, లక్ష్మీ తులసి, ఎంవి.పద్మ, కె.నూకరత్నం, ఎల్.నాగమణి, జి.పార్వతి, డి.బుల్లి బుట్టలు, జి.సత్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బేబీ రాణి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. 2023-24 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌లో నిధుల కోత ఇందుకు నిదర్శనం అన్నారు. తక్షణమే ప్రభుత్వం వ్యతిరేక విధానాలను మానుకోకపోతే రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దడాల పద్మ, ఇ.చంద్రావతి, మండల కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, సెక్టర్ పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ ఉన్నారు.

నర్సరీని సందర్శించిన తెలంగాణ అధికారులు

ప్రజాశక్తి – కడియం

స్థానిక పల్ల వెంకన్న నర్సరీని తెలంగాణ ఉన్నతాధికారుల బందం ఆదివారం సందర్శించింది. తెలంగాణ సెంట్రల్ జోన్ డిసిపి కమలాసన్ రెడ్డి, హైదరాబాద్ రైల్వే జోన్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కె.సాంబశివరావు తదితర ఉన్నతాధికారులకు నర్సరీ ఛైర్మన్ పల్ల సత్యనారాయణమూర్తి డైరెక్టర్లు వెంకటేష్, వినయ్‌లు ఘన స్వాగతం పలికారు. నర్సరీలను తిలకించిన డిసిపి కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ పచ్చని నర్సరీలు ఎంతో మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయన్నారు. దేశ, విదేశీ జాతి మొక్కలు కడియంలో కనువిందు చేస్తున్నాయని తెలిపారు. తమ సౌత్ సెంట్రల్‌లో మొక్కల పెంపకానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని చీఫ్ కమర్షియల్ మేనేజర్ సాంబశివరావు వెల్లడించారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

ప్రజాశక్తి– యంత్రాంగం

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ విఇవిఎల్.నాయుడు తెలిపారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలాం జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంస పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జి మూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, దివాకర్ రావు పాల్గొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ జిల్లా కోఆర్డినేటర్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడారు. కలామ్ సేవలను వివరించారు. నిత్యవిద్యార్థిగా ఉంటూ ఆయన పరిశోధనలతో అణుశాస్త్ర పితామహునిగా పేరు గాంచారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాజా, చంద్రరావు, సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్, అన్నవరం, కాకినాడ రూరల్

తొమ్మిది రోజులపాటు నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలు సామర్లకోట పంచారామ క్షేత్రం భీమేశ్వర ఆలయంలో, పలు అమ్మవారు ఆలయాల్లో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. భీమేశ్వర స్వామి ఆలయంలో డి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అర్చకులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నోరి కష్ణారావు, వింజమూరి అచ్యుత రామ శర్మ, తోటకూర సాయి రామకృష్ణ, తోటకూర గంగాధర్ దంపతులు, టివివి సత్యనారాయణ, విశ్వనాథ్ పాల్గొన్నారు. అన్నవరం అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను దేవస్థానం అధికారులు ప్రారంభించారు. **కాకినాడ రూరల్** ఎపిఎస్‌పి ఎదురుగా కనకదుర్గమ్మ తల్లి ఆలయం వద్ద మాలధారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. వారణాసి సత్యనారాయణ, వారణాసి కృష్ణ పాల్గొన్నారు.

శాసనసభలో దేవాంగుల గళం వినిపించాలి

-రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ ఛైర్మన్ బీరక సురేంద్రబాబు

-'దేవాంగ జనగణన మొబైల్ యాప్'ను ప్రారంభించిన చందన నాగేశ్వర్

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

రాష్ట్రంలో కుల రాజకీయాలు నడుస్తున్నాయని, రాష్ట్రంలో బలమైన బీసీ సామాజిక వర్గంగా ఉన్న దేవాంగులు ముందుకు వచ్చి రానున్న ఎన్నికల్లో సత్తా చాటి శాసనసభలో దేవాంగుల గళం వినిపించాలని రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ ఛైర్మన్ బీరక సురేంద్రబాబు అన్నారు. ఆదివారం స్థానిక జాంపేటలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం వార్షికోత్సవం సర్వజన మహాసభ, 'దేవాంగుల జనగణ మొబైల్ యాప్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేవంగులు అన్ని రంగాల్లో రాణిస్తున్నా రాజకీయంగా అణగద్రొక్కబడుతున్నారని అన్నారు. దేవాంగులు ఐక్యతతో రానున్న ఎన్నికల్లో బలంగా ఉన్న ప్రాంతాల్లో శాసనసభకు, పార్లమెంటుకు పోటీ చేయాలని పిలుపునిచ్చారు. సభకు ఆంధ్రప్రదేశ్ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు డికె.నాగరాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేవాంగులందరినీ ఐక్యపరచి బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే 'దేవాంగ జనగణన మొబైల్ యాప్' ప్రారంభించామన్నారు. రానున్న ఎన్నికల్లో 5 శాసనసభ, 2 పార్లమెంటు స్థానాలకు దేవాంగులు పోటీ చేయడానికి యోచిస్తున్నామని, ఆ మేరకు ప్రధాన రాజకీయ పార్టీలు మా దేవాంగులకు సీట్లు కేటాయిస్తే ఎవరు కేటాయిస్తే వారికే మద్దతునిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 'దేవాంగ జన గణన మొబైల్ యాప్'ను రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్మన్ చందన నాగేశ్వర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు దేవాంగ ప్రముఖులను శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, చల్లా రామారావు, డా. సజ్జా హేమలత, ఉప్పుగంటి రాజశ్రీ, ద్వారా పార్వతీ సుందరి పాల్గొన్నారు.

ధ్యానం వల్ల అనేక ప్రయోజనాలు

కాకినాడ రూరల్ : శ్వాసపై ధ్యాస ఉంచి ధ్యానం చేయడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని ధ్యాన శిక్షకురాలు తటవర్తి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక శాంతి ఆశ్రమంలో శ్రీ విశ్వ కాంతి పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో ధ్యానం-ఆత్మ జ్ఞానంపై సదస్సు నిర్వహించరాఉ. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యలకు, బలహీనతలకు, ధ్ణుఖాల నివారణకు ధ్యానం ఒక్కటే శరణ్యమని అన్నారు. క్రమం తప్పకుండా ధ్యానం చేయడం వల్ల మనలో కలిగే ఉద్రిక్తతలను నివారించవచ్చని అన్నారు. మానసిక ఆందోళన నుండి విముక్తి కలిగించి ప్రశాంతతను ఇచ్చేది ధ్యానం మాత్రమేనని అన్నారు. దేహానికి అంతర్గత బలం చేకూరుతుందన్నారు. ఏకాగ్రత, మానసిక నైపుణ్యాలు మతి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, మల్లిక, లలిత, సుభాషిణి, రాధ, కాశి పాల్గొన్నారు.

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 12/2022

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
S.Trimurthulu and Others ***...Opponents***

Opponent No-1: Sandha Trimurthulu, S/o. Krishna, Business, D.No. 1-99, Peddapuram Mandal, G.Ragampeta, E.G.Dist.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది.27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 347/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
A.Srinivas and Others ***...Opponents***

Opponent No-3: Kumpatla Peddi Raju, S/o. Tata Rao, Service, Sr. Engineer, Guest Global Engineering Service Pvt. Ltd., 42, Munnekolala, Marthahalli, LKB Layout, Opp. Konark, PG, Bangalore.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది.27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 343/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
A.Vara Lakshmi and Others ***...Opponents***

Opponent No-5: Malireddy Durga Rao, S/o. Suribabu, Property Holder, D.No. 2-114, Near Vinayaka Temple, Mallam, Pithapuram Mandal, E.G.Dist.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది.27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 233/2019

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
S.Rajasekhar and Others ***...Opponents***

Opponent No-1: Sala Rajasekhar, S/o. Gopala Rao, Service, PHC Office Subordinate, Sankavaram, Kakinada Dist.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది. 27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 321/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
Ch.P.M.R.Karunamai and Others ***...Opponents***

Opponent No-2: Chavatapalli Venkata Rao, S/o. Surya Rao, Service, School Asst. ZPPH School, P.Gannavaram, E.G.Dist.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది. 27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 11/2022

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
P.Chinnayya and Others ***...Opponents***

Opponent No-1: Pappu Chinnayya, S/o. Devudu, Business, Proprietor, Consultant, Cherukuri Group, Samalkot, D.No. 16-7-71/2, Ayodhayarama puram, Samalkot, E.G.Dist.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది.27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 83/2022

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
A.V.V.Satyanarayana and Others ***...Opponents***

Opponent No-3: Kalavala Krishna Murthy, S/o. Venkanna, Business, D.No. 1-294, Pathagala Gadda, Karapa Mandal, E.G.Dist.

Opponent No-4: Kora Srinivasu, S/o. Veerraju, Business, D.No. 16-5-62, Sampangi Thota, Samalkot, E.G.Dist.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది.27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 318/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
A.Srinivas and Others ***...Opponents***

Opponent No-2: Dulam Veerababu, S/o. Apparao, Business, D.No. 3-25/1, Opp. Govt. Hospital, Srungavruksham, Thondangi Mandal.

Opponent No-6: Dulam Ram Prasad, S/o. Nooka Raju, Police Constable, ISW, Khairatabad, Hyderabad, Telangana State.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది.27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 319/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
K.Chandra Sekhar Rao and Others ***...Opponents***

Opponent No-3: Seepani Simhachalam, S/o. Paparao, Service, Secondary Grade Teacher, M.P.P.School, Palakoderu, Mogollu, W.G.Dist.

Opponent No-5: Chavatapalli Venkata Rao, S/o. Surya Rao, School Asst., ZPPH School, P.Gangavaram, E.G.Dist.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది. 27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 38/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
S.V.Pandu Rangarao and Others ***...Opponents***

Opponent No-3: Sudhabathula Venkata Ramana, S/o. Ramachandra Rao, Business, D.No. 67-3-8, F.No. 502, Rama Krishna Towers, Ashok Nagar, Kakinada.

Opponent No-4: Sudhabathula Swarna Priya, W/o. Venkata Ramana, Business, D.No. 67-3-8, F.No. 502, Rama Krishna Towers, Ashok Nagar, Kakinada.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది.27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 346/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
Y.Vijaya Lakshmi and Others ***...Opponents***

Opponent No-1: Yatham Vijaya Lakshmi, W/o. Srinivasa Rao, Business, D.No. 1-71, Jillella Vari Street, Viswarapuram, Malikipuram, E.G.Dist.

Opponent No-2: Yatham Srinivasa Rao, S/o. Swamy, Business, D.No. 1-71, Jillella Vari Street, Viswarapuram, Malikipuram, E.G.Dist.

Opponent No-4: Buddireddy Moulika kantham, W/o. Rajasekhar, Business, D.No. 8-1-96/A, Garapati Vari Street, Amalapuram, E.G.Dist.

Opponent No-5: Golla Rockey Kumar, S/o. Devadas, Business, D.No. 5-111, Ratnala Peta, Sakhinetipalli, E.G.Dist.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది. 27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 37/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
S.V.Pandu Rangarao and Others ***...Opponents***

Opponent No-3: Sudhabathula Venkata Ramana, S/o. Ramachandra Rao, Business, D.No. 67-3-8, F.No. 502, Rama Krishna Towers, Ashok Nagar, Kakinada.

Opponent No-4: Sudhabathula Swarna Priya, W/o. Venkata Ramana, Business, D.No. 67-3-8, F.No. 502, Rama Krishna Towers, Ashok Nagar, Kakinada.

Opponent No-5: Pachetti Venkateswara Rao, S/o. Satyanarayana, Business, D.No. 70-14-22/M, Jayendra Nagar, Kakinada.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది.27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 344/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
M.Adinarayana and Others ***...Opponents***

Opponent No-2: Mutyala Satyanarayana, S/o. Adinarayana, Service, application Engineer, D.No. 5-152, Near Cheruvu Gattu, Ramaraju Lanka, Malikipuram Mandal, E.G.Dist.

Opponent No-3: Bellamkonda Ramesh Srinivas, S/o. Panchamukha Anjaneyulu, Property Honder, D.No. 3-11, Near Pillavari Cheruvu, Antravedi, Sakhinetipalli Mandal, E.G.Dist.

Opponent No-5: Mohammed Arif Iqbal, S/o. Abdul Rabi, Service, Application Engineer, Flat No. 201, Al Habeen Enclave, Paramount Hill Colony, Toli Chowk, Hyderabad.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది. 27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 10/2022

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
K.Murali Mohan and Others ***...Opponents***

Opponent No-1: Koppisetty Murali Mohan, S/o. Satyanarayana, Business, D.No. 1-305, Muralikonda, Bommuru, Rajamahendravaram, E.G.Dist.

Opponent No-2: Medisetti Srinivas, S/o. Subbarao, Business, D.No. 28-5-15/16, Kotha Veedhi, Ramachandrapuram, E.G.Dist.

Opponent No-3: Seekoti Anil Kumar, S/o. Yesu ratnam, Service, D.No. 1-11-4-49, Radhalapeta, Pithapuram, E.G.Dist.

Opponent No-4: Thota Srinivasa Rao, S/o. T.V.Bhadra Rao, Service, D.No. 1-1-64, Rama Sai Street, Kondayya Palem, Kakinada.

Opponent No-5: Thoka Rambabu, S/o. Peddiraju, Service, School Asst., D.No. 2-70/1, Yeleswaram Mandal, C.Rayavaram. E.G.Dist.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది.27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada

The Honourable Deputy Registrar of Chits / Arbitrator :: Kakinada
A.A.C.F.No. 317/2021

Between:
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Rep. by its Foreman and Branch Mangaer, Sri. L.Bhaskara Rao, Samalkota Branch. ***...Disputant***
AND
A.Murthy and Others ***...Opponents***

Opponent No-1: Avala Murthy, S/o. Apparao, Business, D.No. 1-422/1, Sri Gowri Shankar Catering, Near Srikamala Convent, Rayudu Palem, Kakinada.

Opponent No-2: Avala Manga Gowri, W/o. A.Murthy, Business, D.No. 1-422/1, Sri Gowri Shankar Catering, Near Srikamala Convent, Rayudu Palem, Kakinada.

Opponent No-3: Kuramdasu Anand, S/o. Apparao, Business, D.No. 26-26-2/B, Venkateswara Nagar, Near New Port, Kakinada.

Opponent No-4: Sheik Gouse Basha, S/o. Masthan, Service, Electrical, O/o. Section Engineer (Electrical) SC Railway Port Station, Kakinada.

Opponent No-5: Kuramdasu Apparao, S/o. Apparao, Property Holder, D.No. 16-26-2B, Venkateswara Nagar, Near New Port Railway Station, Kakinada.

Opponent No-6: Chandaka Srinivasa Rao, Vyapari, Scientific Asst., D.Heavy Water Plant, Manuguru, Aswapuram, Telangana State.

వాది కంపెనీకు రావలసిన బాకీ నిమిత్తం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం **ది.27-10-2023 తేదీకు వాయిదా అయి ఉన్నది. మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజు ఉదయం గం॥ 11:00 ని॥లకు పై ఆఫీసు నందు హాజరయ్యి తెలియపరచవలయును.** లేని ఎడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

By Order Of Deputy Registrar Of Chits /Arbitrator, Kakinada